678) సామంతం / హిందోళ

ప॥ ఎక్కడ గడచే రీనరులు । తక్కుల బెట్టేరు తరుణులు భువిని ॥

చ॥ కన్నులచూపులు గాలపుచిలుకులు । వెన్నెలనవ్వులే వెలితెరలు ।
మిన్నక పురుషామృగముల వేటలు । పన్నక యాడేరు పడతులు భువిని ॥

చ॥ ముంచినమాటలే మోహనఘంటలు । మంచియధరములే మచ్చులవి ।
మించిన పురుషామృగముల వేటలు । అంచెల నాడేరు అతివలు భువిని ॥

చ॥ కట్టువగట్లు కందువకుచములు । పట్టు శ్రీవేంకటపతిమాయ ।
మెట్టుగ పురుషామృగముల వేటలు । నెట్టన నాడేరు నెలతలు భువిని ॥